గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాధన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎస్. రవికుమార్

-

సివిల్ మిస్సిలేనియస్ అప్పీల్ నెం. 312/2015

-

ఉత్తర్వు:

( తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాధన్)

II అదనపు చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాదు వారు తేది.20-03-2015 నాడు ఐ.ఏ సంఖ్య.413/2015లోని ఓ.యస్.సంఖ్య.131/2015లో జారీ చేసిన ఇంటర్ లోకేటరీ ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ అప్పీలు వేయబడెను. ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ వారు పంపిన తేది.12-02-2015 నాటి లేఖలో మూడవ ప్రతివాదికి ఇచ్చిన సమాచారములో వారు రెండవ మరియు మూడవ ప్రతివాదులకు (సూటులో వాదులు) చెందిన రూ.3,20,00,000/- గల ఈక్విటీ షేర్లు కుదువ పెట్టినారని పేర్కొనిరి. అట్టి లేఖను పురస్కరించుకొని ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు వారు ఎలాంటి చర్య తీసుకొనకుండా నిరోధించబడిరి.

అప్పీలు దారు తరపు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి గారు, శివకుమార్ చాధా వర్సెస్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ మరియు ఇతరులు కేసులో సుప్రీం కోర్టు వారిచ్చిన తీర్పుపై ఆధారపడెను. ఆ తీర్పు ప్రకారము కోర్టు, ఎక్స్ పార్టీ ఉత్తర్వును జారీ చేయునపుడు, అట్టి ఉత్తర్వు రెండు వారాలు మాత్రమే *అమలులో నుండుననియూ,* ఆ సమయములో దరఖాస్తు నకలు, ప్లైంట్, అవసరమైన పత్రములతో పాటు నోటీసును ప్రతివాదికి అంద చేయవలెనని, కోర్టు వారు ఆదేశించవలెను. అప్పీలుదారుని ఈ కేసులో, క్రింది కోర్టు వారు ఎక్స్ పార్టీ నిషేధాజ్ఞ ఉత్తర్వును జారీ చేసిరి. కాని అట్టి

ఉత్తర్వు అమలులో ఉండవలసిన కాల వ్యవధిని నిర్ణయించలేదు.

సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని ఆర్డర్ 39, నిబంధన 3ఏ క్రింద ఎక్స్ పార్టీ నిషేధ ఉత్తర్వును జారీ చేసిన 30 రోజులలోగా, క్రింది కోర్టు *వారు దరఖాస్తును* పరిష్కరించవలెను. అయితే నిషేధ ఉత్తర్వు జారీ చేసి, దాదాపు 3 నెలలు గడిచిపోయెను. మరియు అప్పీలుదారు ప్రతి ప్రమాణ పత్రమునకు క్రింది కోర్టులో దాఖలు చేసి, సుమారు 2 నెలలు గడిచిపోయెను.

ఐ.ఏ.ను విచారించి, 2 వారములలోగా పరిష్కరించాలని క్రింది కోర్టు వారికి ఆదేశాలివ్వాలని, అప్పీలుదారు తరపు న్యాయవాది, శ్రీ.ఎస్.నిరంజన్ రెడ్డి కోరెను.

క్రింది కోర్టు వారు ఐ.ఏ.ను విచారించి త్వరితగతిని పరిష్కరించాలని క్రింది కోర్టు వారికి, ఈ కోర్టు వారు ఆదేశాలివ్వలని, మరియు ఒక నెలలోపు వ్యవధిని ఈ కోర్టు వారు నిర్ణయించి, ఆ వ్యవధిలో ఐ.ఏ.ను పరిష్కరించాలని క్రింది కోర్టు వారిని ఆదేశించాలని ప్రతివాదులు 1 మరియు 2 తరపున సీనియర్ న్యాయవాది శ్రీ వేదుల. వెంకటరమణసరిగ్గా మనివి చేసెను.

ఆ పరిస్థితులలో, క్రింది కోర్టు వారు వలైనంత త్వరగా ఐ.ఏ సంఖ్య.413/21015లోని ఓ.ఎస్.సంఖ్య.131/2015ను పరిష్కరించాలని, ఎట్టి పరిస్తితులలోనూ, ఈ ఉత్తర్వు నకలు అందిన తేది నుండి మూడు వారములు మించకుండా పరిష్కరించుట సముచితమని మా అభిప్రాయము. ఆ ప్రకారముగా క్రింది కోర్టు వారికి ఆదేశాలివ్వబడెను.

ఆ ప్రకారము సివిల్ మిసిలేనియస్ అప్పీలు పరిష్కరించబడెను.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే కూడా పరిష్కరించడమైనదిఖర్చులకుసంబంధించిఎటువంటి ఉత్తర్వు లేవు.

రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి

శ్రీ ఎస్. రవికుమార్, న్యాయమూర్తి

10 జూన్,2015.